

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం,3 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## ప్రజలు మెచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్

-ఆయన రీల్ హీరో కాదు...రియల్ హీరో..
-పండుగలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు
-జన్మదిన వేడుకల్లో మంత్రి సుభాష్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో** : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఒక పండుగలా నిర్వహించారు. రామచంద్రపురం నియోజకవర్గ జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పలుచోట్ల రక్తదాన శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు, అవమానాలు ఎదురైనా అంతిమంగా రికార్డు విజయం సాధించిన జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రజాసేవలో తనదైన ముద్ర వేస్తున్నారన్నారు. పవన్ ఒక ప్రభంజనం.. ఆయన మాట ప్రకంపనం.. జనహితం ఆయన అభిమతం అని అభివర్ణించారు. ప్రజాసేవలో పవన్ కళ్యాణ్ చూపిస్తున్న అంకితభావం చిరస్మరణీయంగా నిలబడుతుందన్నారు. పవన్ కళ్యాణ్ సినీ,రాజకీయ ప్రయాణం విశిష్టమైనదని, రెండింటిలోనూ స్టార్ డమ్ సంపాదించుకున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అన్నారు. తెలుగు తల్లికి, తెలుగు కళామతల్లికి ముద్దుబిడ్డ పవన్ కళ్యాణ్ అని రాజకీయ, సినీ రంగాల్లో ఆయన ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి సుభాష్ పేర్కొన్నారు.సీఎం నారా చంద్రబాబు నాయుడుతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో కీలకపాత్ర

- తరువాయి 2లో..

## రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేయాలి

-సందర్శకులకు కావలసిన సౌకర్యాలు సమకూర్చాలని సూచన
-ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో** : రివర్ ఫ్రంట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అధికారులు, కాంట్రాక్టర్ లకు సూచించారు. మంగళవారం ఉదయం గోదావరి గట్టున రూ. 8కోట్లతో పూలే విగ్రహం దగ్గర నుంచి చేపట్టిన గోదావరి రివర్ ఫ్రంట్ పనులను నగరపాలక సంస్థ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా

- తరువాయి 2లో..

## పాటకు ప్రాణం పోసిన ఎస్పీ బాలు

-గాన గంధర్వుడు విగ్రహానికి ఎంపీ పురందేశ్వరి నివాళి



**ధవళేశ్వరం,మేజర్‌న్యూస్** : సాంప్రదాయ సంగీతంలో ప్రవేశం లేకపోయినా అత్యంత ప్రతిభతో పాటకు ప్రాణం పోసిన గానగంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం అని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కీర్తించారు. రాకా సాంస్కృతిక సంస్థ రాజమహేంద్రవరం మరియు గోదావరి కల్చరల్ అసోసియేషన్ ధవళేశ్వరం సంయుక్తం ఆధ్వర్యంలో ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయ ఎదురుగా ఉన్న పార్కులో పద్మశ్రీ ఘంటసాల విగ్రహం పక్కనే ఏర్పాటుచేసిన ఎస్పీ బాలు నిలువెత్తు విగ్రహానికి మంగళవారం ఉదయం

- తరువాయి 2లో..

## అందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా ఇళ్ల స్థలాలు మంజూరు

-జాయింట్ కలెక్టర్ టీ.నిషాంతి



**అమలాపురం, మేజర్‌న్యూస్** : జిల్లాలో ఇంతవరకు ఎటు వంటి ప్రభుత్వ నివేశన స్థలం పొందని వారికి అందరికీ ఇల్లు కార్యక్ర మంలో భాగంగా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.నిషాంతి రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు మంగళవారం అమరావతి నుండి భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి జయలక్ష్మి వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నూతనంగా ఏర్పడిన జిల్లాలలో జిల్లా కోర్టుల నిర్మాణం నిమిత్తం స్థలాల భూసేకరణ, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, కుల ధ్రువీకరణ విచారణ, అందరికీ ఇల్లు జీవో నెంబర్ 30 ప్రకారం అభ్యంతరాలు లేని ప్రభు త్వ భూములు క్రమబ ద్ధీకరణ. అన్నదాత సుఖీ భవ పీఎం కిసాన్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ముటేషన్ స్థితి, ఐవిఆర్‌యస్ ద్వారా ప్రజా సంతృప్తి స్థాయిల వివరణ అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆమె వీడియోకాన్ ఫ్లస్ అనంతరం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ కుల ధ్రువీకరణ జారీకై సుమోటాగా విచారణ జరపాలని తదుపరి అర్హతను

- తరువాయి 2లో..

## పిఠాపురంలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి

-వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన వంగా గీత విశ్వనాథ్



**పిఠాపురం, మేజర్‌న్యూస్** : మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా... పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్‌వంగా గీతా విశ్వనాథ్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్థానిక పార్టీ కార్యాలయం వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ పరిధిలో గల విడుద ప్రాంతాల్లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ... పేదవాడి గుండెచప్పుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆరోగ్యశ్రీ వంటి పథకాన్ని

- తరువాయి 2లో..

# పిఠాపురంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**– రక్తదాన శిబిరం ఏర్పాటు, రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ**
**– కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పార్టీ నేతలు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు పిఠాపురంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా స్థానిక కోటకు ముందు సెంటర్ వద్ద జై గణేశా ఆలయంలో ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, కూడా చైర్మన్ తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యే జనసేన నాయకులు పెండెం దొరబాబు పవన్ కళ్యాణ్ పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ మండలంలో పలుచోట్ల పార్టీ నేతలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక వెంకటేశ్వర థియేటర్ వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. స్థానిక బంగారం రావి చెట్టు సెంటర్లో భారీ కేకును కట్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ తమ పార్టీ అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రజల కోసం పరితపించే నాయకుడని, ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులను సొంతం చేసుకున్న ఘనత పవన్ కళ్యాణ్ కే దక్కుతుందన్నారు. స్థానిక శాసనసభ్యులుగా ఉన్న పవన్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. తమ అభిమాని నాయకుడు ఎలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. జనసేన వీర మహిళలు పవన్ కళ్యాణ్ పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు వీర మహిళలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆదిత్య విశ్వవిద్యాలయంలో “ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్” పై ఐదు రోజుల వర్క్‌షాప్



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య యూనివర్సిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ & డేటా సైన్స్ విభాగం, సిఎస్ఐ స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో ఏపీఎస్ఎస్డీసీ సహకారంతో రెండవ సంవత్సరం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ & డేటా సైన్స్ విద్యార్థుల కోసం “ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్” పై ఐదు రోజుల వర్క్‌షాప్ ప్రారంభించడం జరిగింది. ఈ కోర్సుకు ఏపీఎస్ఎస్డీసీ ఎగ్జిక్యూటివ్ టెక్నికల్ ట్రైనర్ ఎస్. వరప్రసాద్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరిస్తారు. విద్యార్థులు మొబైల్ అప్లికేషన్ల రూపకల్పన, అభివృద్ధి మరియు పరీక్ష ప్రాక్టికల్ నైపుణ్యాలు పొందడమే ఈ కార్యక్రమ లక్ష్యం. ప్రారంభ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ (అకాడెమిక్స్) డాక్టర్ ఎస్. రమాశ్రీ, ప్రో వైస్ ఛాన్సలర్ (ఇంజినీరింగ్& సైన్స్) డాక్టర్ ఎ. రమేష్, రిజిస్ట్రార్ డాక్టర్ జి. సురేష్, అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.వి. రాజేష్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం హెడ్ డాక్టర్ మాకినీడి రాజా బాబు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి. సతీష్ కుమార్ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## అందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా ఇళ్ల స్థలాలు మంజూరు

మొదటిపేజి తరువాయి

నిర్ధారించి పత్రాలు మంజూరు చేయాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు అర్హులందరికీ అందించాలని ఆదేశించారు ప్రజా సంతృప్తి కొలమానంగా ప్రతి అర్జీని నూటికి నూరు శాతం సంతృప్తి కరస్థాయిలో పరిష్కార మార్గాలు చూపాల్సిన అవసరం ఉందన్నారు.అర్హులందరికీ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ మొదటి విడత నిధులు పొందేలా జాయింట్ ఎల్పియం విభజిం చాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలన పేదల సేవలో ప్రభుత్వం వంటి పలు అంశాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ప్రభుత్వ సేవలు పట్ల లబ్ధిదారుల సంతృప్తి స్థాయిలను తెలుసుకునేం దుకు విధానాన్ని ప్రవేశ పెట్టిందని కావున ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సేవలు అందించడంలో నూటికి నూరుశాతం సంతృప్తి కరంగా అందించేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ఓ కొత్త మాధవి, రెవెన్యూ డివి జనల్ అధికారులు పీ శ్రీకర్ దేవరకొండ అఖిల, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు తదితరులు పాల్గొన్నారు.

# మత పెద్దలతో జిల్లా స్థాయి శాంతి సమావేశం

**– 5న విగ్రహాల నిమజ్జనం..**
**మిలాద్ ఉన్ నబీ పండుగలు సందర్భంలో...**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 5న గణపతి విగ్రహాల నిమజ్జనాలు, మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా జరుపుకునే మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా.. ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, డీఆర్వో వెంకటరావు ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాస రావులతో కలిసి హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలతో జిల్లాస్థాయి శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, మున్సిపల్ కార్పొరేషన్, మత్స్య, అగ్నిమాపక శాఖల అధికారులు హాజరైన ఈ సమావేశంలో వినయాక విగ్రహాల నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా చేపట్టాలిసిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ..జిల్లాలో గణపతి విగ్రహాల శోభయాత్ర, వినాయక నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా నిర్వహించే ర్యాలీ ప్రశాంతంగా, స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకునేలా కృషి చేయాలని హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలను జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా కోరారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిమజ్జన ప్రదేశాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు నిరంతర పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు నిర్వహించి జల కాలుష్యం అరికట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వినాయక విగ్రహాల శోభాయాత్ర కు సంబంధించి గణేశ ఉత్సవ కమిటీ సభ్యులు యాత్ర నిర్వహించే రూటు వివరాలు ముందుగానే పోలీసు అధికారులకు తెలియపరచాల న్నారు. శోభ యాత్రలో సక్రమంగా పనిచేసే వాహనాలను మాత్రమే వినియోగించాలన్నారు. బాణసంచా వినియోగానికి పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు. గణేష్ నిమజ్జన ఉత్సవ యాత్రలో డీజే సౌండ్ కు అనుమతి లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసీ రాహుల్ మీనా తెలిపారు.ముస్లింలు అత్యధికంగా గౌరవించే మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే మీలాద్ ఉన్ నబి ముస్లింలకు పర్వదినమన్నారు. ఈ నెల 5న జరుపుకునే ఈ పండుగ ముస్లింల సోదరులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 5, శుక్రవారం ఉదయం 8:00 గంటల నుంచి కాకినాడ జె.రామారావు పేట నుంచి వన్ టౌన్ పోలీస్ స్టేషన్, సినిమా రోడ్డు మీదుగా మెయిన్ రోడ్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి జగన్నాధపుర బ్రిడ్జ్ మీదుగా సుమారుగా మధ్యాహ్నం 12:30 నిమిషాలకు జగన్నాధపురంలోని మసీదుక ముస్లింలు ఊరేగింపు జరగనున్నదని ఆయన వివరించారు.సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, డీపీవో వి. రవికుమార్, మత్స్యశాఖ అధికారి కృష్ణారావు, మైనారిటీ అధికారి ఎం.సునిల్ కుమార్, అగ్నిమాపక అధికారి సుబ్బారావు, ఎంహెచ్ఓ డా పృధ్వీ చరణ్, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, హిందు, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్

మొదటిపేజి తరువాయి

పోషిస్తున్నారని, ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారని మంత్రి సుభాష్ తెలిపారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ అధినేత ఆకాంక్ష మేరకు, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక సేవలో మేము సైతం అంటూ సేవలు అందిస్తున్నామన్నారు. ఓటమి గెలుపు నాకు పునాది అనే బలమైన మాటను పవన్ కళ్యాణ్ జీవితంలో నిరూపణ అయిందన్నారు. తొలుత జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు. అన్నాక్యాంటీన్, ఏరియా ఆసుపత్రిలో,వెల్ల,బట్లపాలిక, కుయ్యేరు ,దుగ్గుదూరు,కాజులూరు,మంజేరు,శీల, తర్లంపూడి, గొల్లపాలెం, ఉడిమూడి, జగన్నాథగిరి,సత్యవాడ,పాణింగిపల్లి,అముజూరు, గంగవరం, రాజగోపాల్ సెంటర్,కందులపాలెం, హసన్‌బాద్, ఉండూరు, రామచంద్ర పురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, ఓదూరు, ద్రాక్షారామ బోసు బొమ్మ సెంటర్, అన్నయ్య పేట తదితర గ్రామాల్లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు, పలుచోట్ల రక్తదాన శిబిరాలు ,కాకినాడ ఆసుపత్రి ఆధ్వర్యం లో ఉచిత కంటి పరీక్షలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్‌తో పాటు, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, పవన్ కళ్యాణ్ అభిమానులు, జన సైనికులు, వీర మహిళలు ప్రజల దీవెనలతో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థించారు.

## రివర్ ఫ్రంట్ పనులు పూర్తి చేయాలి

మొదటిపేజి తరువాయి

రివర్ ఫ్రంట్ నమూనాలను పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చి మార్పులు చేయాలని సూచించారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, ఆహ్లాదకరంగా గడిపేలా రివర్ ఫ్రంట్ ను అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. గోదావరి గట్టున ఉన్న విగ్రహాలకు ఏం జరగకుండా పనులు చేయాలని సూచించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ సందర్భన లో ఈ ఈ మదర్సా అలీ, ఆర్ ఎమ్ సి అధికారులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాటకు ప్రాణం పోసిన ఎస్పీ బాలు

మొదటిపేజి తరువాయి

ఆమె పుష్పాంజలి ఘటించారు.ఈసందర్భంగా ఎంపీపురందేశ్వరిమాట్లాడుతూ కష్టతరమైన పాటలు కూడా ఎస్పీబాలు అవలీలగా పాడారని ప్రస్తావించారు. ఆయనను ఎవరూ అనుకరించలేరన్నారు. అవార్డులు బాలుకి ఆభరణం కాదని, అవార్డులకే బాలు ఆభరణం లాంటి వారని ఆమె పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలకు పైగాఅన్ని భాషల్లో శ్రోతలను అలరించిన కళామతల్లి ముద్దుబిడ్డ బాలు మనమధ్య లేకున్నా ఆయన పాడిన పాటలు ఆయన్ని సజీవంగానే ఉంచుతాయని ఆమె నివాళులర్పించారు బాలుకి భారతరత్న ఇచ్చేలా కృషిచేయాలని నిర్వాహకులు విజ్ఞప్తిచేసారు.ఎంపీ పురందేశ్వరిని దుశ్శాలువా, మెమొంటోతో ప్రముఖ సినీ నటులు శుభలేఖ సుధాకర్ , రాకా సాంస్కృతిక సంస్థ అధ్యక్ష కార్యదర్శిలు డాక్టర్ కంటే వీరన్న చౌదరి, జివి రమణ సత్కరించారు.ఇరిగేషన్ సర్కిల్ఎస్ఈ కె.గోప ీ నాథ్,వేగిశెట్టి కోదండరామయ్య, యర్రమోతు ధర్మరాజు, గాదిరాజు రామరాజు, రమేష్, ఎం ఏడుకొండలు, నాగభూషణం, శేషుకుమార్, సావడ శ్రీనివాసరెడ్డి, బొబ్బిలి శ్రీనివాసరావు, మోహన్ పబ్లికేషన్స్ అధినేత ఆకుల రామచంద్రరావు, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల శ్రీధర్, అసెంబ్లీ కో కన్వీనర్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్ యానపు ఏసు, బీజేపీ మండల అధ్యక్షులు షేక్ సాజిద్, సీనియర్ నాయకులు ఈఎస ఐ డైరెక్టర్ ఒంటెద్దు స్వామి, కుబేర్ రావ్, బివి రామారావు, డాక్టర్ కొండలరావు, గుర్రాల వెంకట్రావు పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

## పిఠాపురంలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి

మొదటిపేజి తరువాయి

ప్రవేశపెట్టి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని పేదలకు చేరువ చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ప్రారంభించి అధిక శాతం పూర్తి చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందన్నారు. రైతే దేశానికి వెన్నెముక అన్న మాటను నిజం చేస్తూ అనేక రకాల రాయితీలను అందించి, పథకాలను ప్రవేశపెట్టి రైతు పక్షపాతిగా నిలిచారని, ప్రజా సంక్షేమం అంటే రాజశేఖర్ రెడ్డి గుర్తుకు వస్తారని, రాజశేఖర్ రెడ్డి తనయుడుగా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సంక్షేమ పాలన అందించిన ఘనత వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉసురు తీసిన ఏలేరు నది





### – బాలిక, మహిళ ఇరువురు మృతి

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు ఏలేరు నదిలో పడి ఇరువురు మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. ఏలేశ్వరం నగర పంచాయతీలోని 5వ వార్డ్ మందుల కాలనీకి చెందిన ఇద్దరు మహిళలు ఏలేరు ఏటి కాలువలో ప్రమాదవశాత్తూ జారి పడి ప్రాణాలు కోల్పోయారు. నగర పంచాయతీ కి చెందిన పెంద్ర లక్ష్మి(36) పెంద్ర కుమారి(12) అనే మహిళలు త్రాగునీటి కోసం కాలువ వద్దకు వెళ్లగా ప్రమాదవశాత్తు నీటిలో జారిపడి సుడిగుండంలో చిక్కుకొని గల్లంతయ్యారు. ఈ విషాదకర ఘటనతో నగరంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, గ్రామస్థులు మృతదేహాలను వెలికితీసి ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ హుటాహుటిన ఆసుపత్రికిచేరుకున్నారు.

ఆసుపత్రిలో మృతదేహాల వద్దకు చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం అక్కడి అధికారులతో మాట్లాడి, బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కష్టసమయంలో ప్రభుత్వం తమతో ఉందని, ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే సత్యప్రభ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

# ఘనంగా వెంకన్న విగ్రహాలకు పంచగవ్య అభిషేకాలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య ప్రమోద తీర్థ ప్రతిష్టిత శ్రీ రమా సహిత సత్యదేవ మందిర (కాకినాడ )ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న శ్రీ భూ సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి పంచలోహ విగ్రహాలకు మంగళవారం ఉదయం రాజమండ్రి శ్రీ పద్మావతి ఘాట్లో ఉత్తరాది మఠాధికారి సుధ పండితులు విజయ సింహాచార్‌చే పంచకవ్య అభిషేకం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మందిర నిర్వాహకులు డాక్టర్ పరశురామ్ మాట్లాడుతూ మా కుల దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహాలను మందిర ప్రాంగణంలో ఏర్పాటు చేయాలన్న కోరిక నేటికీ నెరవేరిందని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకున్నారు. విగ్రహ ఏర్పాటుకు సహకరించిన భక్తుల అభీష్టం మేరకు శ్రీనివాస కళ్యాణం ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్ణయించామని వివరించారు .బెంగళూరు నివాసి ప్రముఖ ఆధ్యాత్మిక చింతనాపరులు ధర్మవరపు దేవరాజారావు కుటుంబ సభ్యుల మరియు భక్తుల సహకారంతో అపురూపమైన శ్రీ భూ సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి విగ్రహాలకు వేద శాస్త్ర మంత్రాలతో గో క్షీర తోపాటు పంచకవ్యముతో మధ్వ పురోహితులు యాతగిరి వెంకట కృష్ణ మద్వేష్ చేతుల మీదుగా అభిషేకాధి కార్యక్రమాలు కన్నుల పండుగ జరిగింది. సుధా పండితులు విజయ సింహా ఆచార్ మాట్లాడుతూ ఈనెల ఎనిమిదవ తారీకు రాత్రి ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ రాజమండ్రి నగరానికి విచ్చేస్తున్నారని మరుసటి రోజు స్థానిక మల్లిక సత్రంలో మఠసంస్థాన పూజ మరియు తప్త ముద్ర ధారణ కార్యక్రమం జరుగుతోందన్నారు ..భక్తులందరూ పాల్గొని స్వామీజీకి పాదపూజ కార్యక్రమం చేసిన అనంతరం ముద్ర ధారణ స్వీకరించవచ్చని వివరించారు. అంతకుముందు ఉత్తరాది మఠ ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీ సత్య ధీశ ,శ్రీ సత్య జ్ఞాన గురువుల మూల బృందావనాలకు స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని విజయ సింహ ఆచార్ వివరించారు.

చాతుర్మాస్యానంతరం స్వామీజీ నగరానికి తొలిసారిగా వస్తున్నారని వారికి అపూర్వ స్వాగతం పలికేందుకు అందరూ సిద్ధం కావాలని ఆయన పిలుపుచ్చారు.మల్లిక సత్రంలో తీర్థప్రసాద కార్యక్రమం ఉంటుందని చెప్పారు.) శ్రీ భూ సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి పంచలోహ విగ్రహాలకు గోదావరిలో అభిషేక ఆచరించడం వంటి విశేష కార్యక్రమం నిర్వహించడం పట్ల అభినందించారు .అనంతరం గురువుల మూల బృందావనానికి శ్రీ భూ సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి విగ్రహాలను ఉంచి ప్రత్యేక హారతులు నిర్వహించి గురువుల అనుగ్రహాన్ని మంత్రాక్షితల పూర్వకంగా డాక్టర్ పరుశురాం మద్వేష్ స్వీకరించారు. శ్రీ సత్య దేవ మందిర ప్రాంగణంలో ఇప్పటికే లక్ష్మీదేవి సత్యనారాయణ స్వామి దాసాంజనేయ స్వామి తోపాటు ఉమా సాంబశివ లింగం ఉందని మద్వేష్ చెప్పారు .గురువుల అనుగ్రహంతో శ్రీ భూ సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి విగ్రహాలు రావడం పూర్వజన్మ సుకృతంగా ఇందుకు సహకరించిన అందరికీ మద్వేష్ ధన్యవాదాలు తెలుపుకున్నారు.

# ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యత పై దేశచరిత్రలో అతి పెద్ద రాజకీయ కుట్ర

### – మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ఆర్ఎస్ రత్నాకర్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణను ఈ దేశంలో పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా అమలు పరిచింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ఆర్ఎస్ రత్నాకర్ ఆరోపించారు. మంగళవారం అమలాపురం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్వేగంగా మాట్లాడార.ు రిజర్వేషన్ల వర్గీకరణకు బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం మోడీ అమలు పరచడని రత్నకర్ అన్నారు. నిజానికి ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోంది. ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ అని ఆయన ప్రశ్నించారు. అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు మాల సామాజిక వర్గం పై ప్రగతించుకుంటే, మాలల హెూల్సేల్ మేనమామ మాలలకు అన్యాయం జరుగుతున్న ముద్దులతో సరిపెట్టేసాడు తప్ప ఈనాటికీ స్పందించలేదు, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి అని రత్నాకర్ అన్నారు, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయం, చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలనీ రత్నాకర్ హితవు పలికారు.

# వెంకన్న ఆలయంలో శ్రీమన్నారాయణ పారాయణం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో శ్రీ నారాయణ భట్టతిరికృత శ్రీమన్నారాయణీయం పారాయణ కార్యక్రమం ఘనంగా జరిగింది. అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, తాడేపల్లిగూడెం, తుని పరిసర ప్రాంతాల నుంచి శ్రీ మన్నారాయణీయం పారాయణ సత్సంగం వారి బృందం భారీగా మహిళలు తరలివచ్చి ఆలయ ప్రాంగణంలో పారాయణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ పారాయణ కార్యక్రమానికి సహకారం అందించిన దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావుకు బృంద సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కె మాధురి నవీన్ , కె. భారతి, ఎమ్ సత్యవతి,పి అనుపమ,ఏ మీనా తదితరులు పాల్గొన్నారు

# ఈతకోట గ్రామంలో పలువురిపై దాడికి దిగిన పవన్ కల్యాణ్ అభిమానులు

**స్కూల్‌కి వెళ్ళి వస్తున్న ఆడపిల్లలపై రాళ్లతో దాడి చేసిన జనసేన కార్యకర్తలు**

**–దాడి చేస్తున్న వారిని ప్రశ్నించినందుకు ఒక మహిళపై మరియు సామాన్యులపై దాడి చేసిన వైనం**

**–సామాన్యులపై దాడిని తీవ్రంగా ఖండించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి**




**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన కార్యకర్తలు అభిమానులు మండలంలోని పలు గ్రామాల్లో సైలెన్సర్ తీసిన బైకులతో మరియు కత్తులు పట్టుకుని స్వైర విహారం చేశారు. దానిలో భాగంగా ఈతకోట గ్రామంలో గౌడ రామాలయం వద్ద సైలెన్సర్లు తీసిన బైకులతో రచ్చ చేస్తుంటే ఆ గ్రామస్తులు నిలదీసి అడగగా వారిపై నిర్దాక్షిణ్యంగా దాడికి దిగారు. అప్పుడే స్కూల్‌కి వెళ్లి తిరిగి వస్తున్న ఒక చిన్న పాపపై రాళ్ళు విసరగా ఆ పాప భుజానికి బలంగా తగిలింది. అలాగే అక్కడున్న ఒక మహిళకు ఆ రాళ్లు గడ్డానికి తగిలి రక్తం ఆగకుండా వచ్చింది. దాడికి దిగిన వారిని ప్రశ్నించినందుకు అక్కడ ఒక యువకుడిపై తల మీద గాయమయ్యేలా దాడి చేశారు. ప్రస్తుతం వీరు ముగ్గురు కొత్తపేట గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. గవర్నమెంట్ హాస్పిటల్‌కి వెళ్లి వారిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకులు మరియు సినిమా హీరోల పుట్టినరోజు కార్యక్రమాలు జరుపుకోవడం తప్పు కాదు గాని ఇలా జనాన్ని భయభ్రాంతులను చేయడం సామాన్య ప్రజల మీద దాడి చేయడం హేయమైన చర్య అని ఆయన అన్నారు. సైలెన్సర్లు తీసి బైకులతో రచ్చ చేయడం వల్ల ఇళ్లల్లో ఉన్న గర్భిణీ స్త్రీలు మరియు చిన్న పిల్లలు భయభ్రాంతులకు గురవుతారని జరిగిన దాడిపై తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, ఎంపీపీ మార్గాన గంగాధర్ రావు, మండల కన్వీనర్ ముత్యాల వీరభద్ర రావు, ముసునూరి వెంకటేశ్వరరావు, కొత్తపేట పార్టీ ప్రెసిడెంట్ సాలాది బ్రహ్మాజీరావు, మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వమిత్ర సర్వే పరిశీలించిన డిఎల్‌డిఓ, ఎంపిడిఓలు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం మండలం, చంద్రమాంపల్లి, తాటిపర్తి గ్రామాలలో స్వమిత్వ సర్వేలో భాగంగా పిపిఎన్ లకు, క్యూజిఐఎస్ మాడ్యూల్ పూర్తి చేయు ప్రక్రియను మంగళవారం పెద్దాపురం డిఎల్‌డిఓ ఎం.శ్యామల, ఎంపిడిఓ డి.శ్రీలలితలు పర్యవేక్షించారు. దీనిలో భాగంగా స్వమిత్వ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖర్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు షావలి, సాయితేజ, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

**మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా కోర్టు**

**I.A. 1095 of 2025, O.S. 44 of 2021**

Between:

**త్రిపురనేని అనంతలక్ష్మి**

...పిటీషనర్

మరియు

**బొప్పన వెంకటేశ్వరరావు వగైరాలు**

...రెస్పాండెంట్స్

$R_9$ : నాగిరెడ్డి వీర వెంకట సత్యనారాయణ, S/o. కోదండ రాముడు, వయస్సు 50 సం॥లు, డో.నెం. 1-76, కరణం గారు వీధీ, సంపర, పెదపూడి మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబర్ దావాలో I.A. No. 1095/2025 ఆర్డర్ 1 రూల్ 10 పిటీషన్ లో మీరు 9 రెస్పాండెంట్ అయి ఉన్నారు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబర్ పిటీషన్ **ది. 09-09-2025** న వాయిదా అయ్యి ఉన్నది. కావున పైన తెలిపిన కోర్టులో పై తేదీన మీరు హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచవలెను. లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షంగా తీర్మానము చేయబడును అని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

**కాకర వెంకటేశ్వరరావు,** అడ్వకేట్

#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.

Ph: 0884-2367503, Cell: 9848314081

# సోచ్ యాప్ నందు వివరాలు నమోదు చేయాలి

**– నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ డాక్టర్ దాస్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, న్యూడిల్లీ నుండి డా.యు.బి.దాస్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ జనరల్, రాహుల్ అహుజా, కౌన్సెల్టంట్, నాకో, డా.జస్వీందర్ సింగ్, నాకో మరియు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియత్రణ సంస్థ, గుంటూరు నుండి డా. వై. కామేశ్వర ప్రసాద్, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్, డా.చక్రవర్తి, డిప్యూటీ డైరెక్టర్, ఎస్.టి.డి., డా.ఐ.ప్రభాకర్, జిల్లా లేప్రసీ, ఎయిడ్స్ మరియు టి.బి. అధికారి, డా.ఉమామహేశ్వరి, సూపరింటెండెంట్ (ఇంచార్జి), డా.పి.వి. ప్రసన్న కుమార్, హెడ్ ఒఫ్ డిపార్ట్మెంట్ మైక్రోబయోలజీ, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, కాకినాడ, పెద్దాపురం, కాకినాడ జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పెద్దాపురంలో ఉన్న ఐ.సి.టి.సి.,సంపూర్ణ సురక్ష కేంద్రం & లింక్ ఏ.ఆర్.టి. కేంద్రాలను సందర్శించడం జరిగింది. అలాగే కాకినాడ ఉన్న మైక్రోబయోలజీ లో స్టేట్ రేఫెరల్ లాబరేటరీ (ఎస్.ఆర్.ఎల్.) పి.పి.టి.సి.టి. మరియు డి.ఎస్.ఆర్.సి. కేంద్రములను దీనిలో భాగంగా హెచ్.ఐ.వి.తో జీవిస్తున్నవారికి అందుతున్న సేవలు మరియు వీరి పనితీరును పరిశీలించి అన్ని సంతృప్తికరంగా ఉన్నాయని వారు తెలియజేశారు దీనిలో కాకినాడ ఉన్న మైక్రోబయోలజీలో స్టేట్ రేఫెరల్ లాబరేటరీ (ఎస్.ఆర్.ఎల్.) పి.పి.టి.సి.టి., డి.ఎస్.ఆర్.సి. కేంద్రము ఐ.సి.టి.సి., పెద్దాపురము, సంపూర్ణ సురక్ష కేంద్రం & లింక్ ఏ.ఆర్.టి. కేంద్రాలలో ఉన్న రికార్డులను పరిశీలించి. ప్రజలకు అందుతున్న సేవల గురించి తెలుసుకోవడం జరిగింది. ఐ.సి.టి.సి. భాగస్వామి పరీక్షలు తప్పని సరిగా జరిగే విధముగా సూచించడం జరిగినది. కాకినాడ ఉన్న మైక్రోబయోలజీ లో స్టేట్ రేఫెరల్ లాబరేటరీ (ఎస్.ఆర్.ఎల్.) పి.పి.టి.సి.టి., డి.ఎస్.ఆర్.సి. కేంద్రములను ఐ.సి.టి.సి., సంపూర్ణ సురక్ష కేంద్రం & లింక్ ఏ.ఆర్.టి. కి వచ్చిన వారి వివరాలను ఎప్పటికప్పుడు సోచ్ యాప్ నందు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమములో ఎ.సుకుమార్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, పి. బాలాజీ, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్, ఎ. బుజ్జిబాబు, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్, కాకినాడ క్లస్టర్, నాజియా హస్సేన్, టెక్నికల్ ఎక్స్పెర్ట్, శశి, లేబ్ సర్వీసెస్, పి. చంద్రమౌళి, ఎస్.పి.ఓ. షేర్ ఇండియా, దిశా (హెచ్.ఐ.వి./ఎయిడ్స్), ఐ.సి.టి.సి., సంపూర్ణ సురక్ష కేంద్రం & లింక్ ఏ.ఆర్.టి. మరియు వి.హెచ్.ఎస్. సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లేపల్లిలో పొలం పిలుస్తోంది



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మల్లేపల్లి గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు జగ్గంపేట జి శ్రీనివాస్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రేపు(03.09.2025) జరగబోయే సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమని రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఏలుకల వల్ల పంటలకు ఏర్పడే నష్టం చాలా తీవ్రమైనదిగా ఉండటంతో, వాటిని సమర్ధవంతంగా నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.ఈ సందర్భంగా రైతులకు ఎలుకల బొరియల గుర్తింపు, వాటి నివారణ పద్ధతులు, మరియు అందుబాటులో ఉన్న పద్ధతులపై అవగాహన కల్పించబడుతుంది.ఈ ప్రచారంలో భాగంగా అందించబడిన ఎలుకల మందును (బ్రోమోడయోలీన్) సమర్ధవంతంగా ఉపయోగిం చుకోవాలని, తమ పంటలను ఎలుకల నుండి రక్షించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎలుకల నియంత్రణ ద్వారా పంట దిగుబడులను పెంచుకోవలసిందిగా తెలియజేయుచున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పి .చంద్రమౌళి, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు ఎన్ ప్రత్యూష మరియు రాజ్యలక్ష్మి మరియు గండేపల్లి ఎఫ్పిఓ సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ పుట్టినరోజు వేడుకలు



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం అల్లవరం ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా కిమ్స్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు విచ్చేసి రక్తదాన శిబిరము మరియు ఉచిత వైద్య శిబిరం పాల్గొని రక్తదానం చేసిన యువకులకు స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లవరం మండల సబ్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆడపా శ్రీనివాసరావు, జిల్లాకార్యదర్శి సుంకర సాయి, ఆల్లవరం మండల అధ్యక్షులు కట్టా నారాయణమూర్తి అల్లవరం మండల కార్యదర్శి కట్టా జనార్ధన్ జనసేన నాయకులు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భవన పైఅంతస్తుకు సహకరించండి..

**– లోక్‌సభ సభ్యురాలు పురందేశ్వరికి పెన్షనర్ల వినతి**



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం లోక్ సభ సభ్యురాలు శ్రీమతి పురందేశ్వరి ధవళేశ్వరం విచ్చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏ పి ఎస్ జి ఆర్ ఈ ఎ) ధవళేశ్వరం యూనిట్ అధ్యక్షులు యర్రమోతు ధర్మరాజు ఆద్వర్యంలో పురందేశ్వరికి దుశ్శాలువాతో సత్కరించి వినతిపత్రం అందించారు, ధవళేశ్వరం యూనిట్ రాష్ట్ర అనుబంధ సంస్థ, వైద్యశిభిరాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వర్తిస్తున్నామని ఉడతా సూర్యప్రకాష్ గ్రందాలయం పదిహేనేళ్ళ క్రితం మాకు అందజేశారు, ప్రముఖ గుత్తేదారు మాధవవర్మ ప్రహారీ, గాలి సుబ్బరాజు మలమూత్రశాలలు ఉదారంగా నిర్మించగా సభ్యులందరం సుమారు ఐదు లక్షల రూపాయలతో అదనపు నిర్మాణం చేసినట్లు ధర్మరాజు వివరించారు, ప్రస్తుతం సభ్యులు మూడు వందల మంది ఉన్నారు, వారంతా ఉన్న గదులు సరిపోక ఆరుబయట కాలక్షేపం చేస్తున్నారని ప్రధాన కార్యదర్శి దువ్వూరి కామేశ్వర శర్మ తెలిపారు, సభ్యుల సౌలభ్యం కొరకు భవనం పైన అంతస్తు నిర్మాణానికి సహకరించ వలసిందిగా అసోసియేట్ అద్యక్షులు తోరం కేశవరావు, దాసరి సాయిబాబా కోరారు .ఈ గ్రామంలో ఎన్ని పెన్షనర్ల సంఘాలున్నాయని పురందేశ్వరి ప్రశ్నించగా ఒకే సంఘం ఉందని ధర్మరాజు చెప్పగా వీలు చూసుకుని మీ సమస్య పరిష్కారానికి నావంతు సహకార మందిస్తానని పురందేశ్వరి సానుకూలంగా స్పందించారని ధర్మరాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కోశాదికారి ఉర్రింకల సత్యనారాయణ, ఆలిండియా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు వి.వెంకటేశ్వరరావు,అంజూరి సూర్యారావు, శ్రీరంగంవెంకటేశ్వరరావు, అశోక్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి తోట నరసింహం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని కాకినాడ జిల్లా, నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో మాజీ మంత్రి తోట నరసింహం ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తోట నరసింహం మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి యొక్క గొప్పతనాన్ని ఆయన ముఖ్యమంత్రిగా అమలుపరిచిన పథకాలను కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలను ఈ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రక్క దారి పట్టిస్తున్నారని విమర్శించారు. త్వరలోనే ప్రజలు ఈ కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని మళ్ళీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడం వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం తథ్యం అని నరసింహం అన్నారు.

ఈ కార్యక్రమంలో జగ్గంపేట వైసీపీ నాయకులు కరుటూరి వీర్రాజు రామకుర్తి జగన్ నాలుగు నాలుగు మండలాలు నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు.

# పర్యవేక్షణ లోపం వల్లే ఏజెన్సీలో విద్యార్థుల మరణాలు

**– ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గిరిజన ప్రాంతాల్లోని ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్లే గిరిజన విద్యార్థులు మృత్యువాత పడుతున్నారని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మంగళవారం ఆరోపించారు. గిరిజన విద్యార్థుల సంక్షేమం చూడాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఆదివాసీల మరణాలకు రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతం మృత్యు నిలయంగా మారిందన్నారు. ఏదైనా సంఘటన జరిగిన తర్వాత విచారణ పేరుతో అధికారులు దాగుడుమూతలు ఆడుకుంటున్నారన్నారు. గిరిజన విద్యార్థుల మరణాలకు కారణమవుతున్న ఉద్యోగులను సస్పెండ్ చేస్తే సమస్యలు పరిష్కారం అవుతున్నాయా? అని ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీ పాఠశాలలు, వసతి గృహాలపై ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణ లోపం, ఉద్యోగుల నిర్లక్ష్యమే విద్యార్థుల మరణాలకు కారణంగా మారిందన్నారు.

ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో గిరిజన విద్యార్థుల మరణాలకు కారుకులైన ఉద్యోగులు, ఆస్పత్రులలో మరణాలకు కారకులవుతున్న డాక్టర్లు, ఇంత నిర్లక్ష్యంగా నడుచుకుంటున్న అధికారులపై క్రిమినల్ కేసులు వెయ్యాలని కుంజా శ్రీను డిమాండ్ చేసారు. గతంలో జరిగిన వాటితో పోలిస్తే ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరంలో రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతం ఆదివాసుల మరణాలకు కేరాఫ్‌గా మారిందని శ్రీను ఆవేదన వ్యక్తంచేసారు.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటేనే ఇటువంటి ఘటనలు పునరావృతం కావన్నారు. నిత్యం పర్యవేక్షణ చేయవలసిన అధికారులు నెలనెలా కాసులకు కక్కుర్తి పడుతూ వసతి గృహాల్లో పాఠశాలలో ఏం జరుగుతున్నాయో తెలుసుకోకుండా కళ్ళు మూసుకుంటున్న హాస్టల్ వెల్ఫేర్ అధికారులపై, విద్యాశాఖ అధికారులపై, వైద్యశాఖ అధికారులతో పాటు అధికారులు నిరంతరం సరిగ్గా పనిచేసేలా చూడాల్సిన ఉన్నత అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గొప్ప మానవతావాది







**– విద్యార్థులు పవన్ కళ్యాణ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి**

**– సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత, పర్యావరణ శాఖ మాత్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను తెలుసుకుని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా మన ఆరోగ్యంతో పాటు పర్యావరణాన్ని కాపాడి భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించాలనే ఉద్దేశంతో పూర్వ విద్యార్థులైన జనసేన కార్యకర్తలు, పాతకోట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారి తండ్రి, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్లు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. అనంతరం వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. చదువు వల్ల కలిగే ఉపయోగాలు తెలియచేసి, ఆడపిల్లలు అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని, ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని, బాగా చదువుకుని అనుకున్న లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని ఆదర్శంగా తీసుకుని ఆదర్శవంతమైన పౌరులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అదేవిధంగా స్కూలు ప్రధానోపాధ్యాయులను అడిగి స్కూల్ అవసరాలను తెలుసుకొని కూలిన ప్రవారీ గోడను సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా నిర్మించే విదంగా మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. అనంతరం మధ్యాహ్నం భోజన వంటశాలను పరిశీలించి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా రెండు గ్యాస్ స్టవ్‌లను అందించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్&బి కాకినాడ జిల్లా సర్కిల్ ఆఫీస్ హెచ్‌డిగా తడాల దొరబాబు బాధ్యతలు స్వీకరణ





**– శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్ట్‌ల సంక్షేమ సంఘం ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు కొమ్మన సతీష్, పాల యూనియన్ అధ్యక్షుడు యాళ్ళ పట్టాభి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆర్ & బి కాకినాడ సర్కిల్ హెచ్ డిగా తడాల దొరబాబు మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు కాకినాడ సర్కిల్ ఇన్చార్జ్ హెచ్ డిగా పనిచేస్తూ సాస్వత హెచ్‌డిగా నియమక ఉత్తర్వులతో ఈ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు సంక్షేమ సంఘం ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు కొమ్మన సతీష్ పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన రవాణా కోసం అందమైన రోడ్ల సౌకర్యాలు కల్పించడానికి కృషి తో విధులు నిర్వహించాలని కోరారు.

## పెరవలి మండల వ్యాప్తంగా ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**– జన సైనికుల ఆధ్వర్యంలో**

**తెల్లవారుజాము నుండే ఆలయాలలో ప్రత్యేక పూజలు అభిషేకాలు**

**పెరవలి, మేజర్ న్యూస్ :** జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సెప్టెంబర్ 2 వ తేదీ మంగళవారం పెరవలి మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెరవలి మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరు మీద పెరవలి శివాలయంలో, పెరవలి జాతీయ రహదారి సెంటర్‌లో అభయ ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు. అలాగే పవన్ కళ్యాణ్ అనునిత్యం గౌరవించే రాజ్యాంగం నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ కు పాలాభిషేకం చేసి, పూలదండలు వేశారు. పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో అన్నవరపాడు గ్రామంలో నెలకొని ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ సన్నిధిలో తమ నాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెరవలి మండలం మల్లేశ్వరం గ్రామంలో జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మల్లేశ్వరం ఎంపీటీసీ కోటిపల్లి దేవికారాణి మాజీ ఎంపీపీ కోటిపల్లి మురళీకృష్ణ ఆధ్వర్యంలో కపిల మల్లేశ్వర స్వామి దేవస్థానంలో అభిషేకం జరిపించడం జరిగింది.నల్లాకులవారిపాలెం గ్రామానికి చెందిన జనసైనికులు తమ అధినాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నల్లవారిపాలెం గ్రామంలో వెలిసిన శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయంలో అర్చన పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తదుపరి తణుకు పట్టణంలో గల



వృద్ధాశ్రమంలో, పాలెంగి స్పందన మానసిక వికలాంగుల ఆశ్రమం లో పండ్లు పంపిణీ చేశారు. పెరవలి మండల జనసేన అధ్యక్షులు పిప్పర రవి మాట్లాడుతూ జనసేన అధినేత బాగుండాలని, మరింతగా ప్రజలకు ఎక్కువ కాలం మంచి చేసేలా ఆయనకీ ఆయురారోగ్యాలు ఇవ్వాలని మండలం లో ప్రతీ గ్రామంలో ఆలయాలలో పూజలు చేసినట్టు చెప్పారు. ఆయన చూపిన బాటలో ప్రజలకు సేవచేసేందుకు జనసైనికులు అనునిత్యం శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో పెరవలి మండల నాయకులు పొప్పోప్పు నాగేశ్వరావు, నందిప శ్రీనివాస్ చక్రవర్తి, సంగీత నాగు, పొప్పోప్పు సూర్య నాగేశ్వరావు, వీరవల్లి శ్రీను, ఎంపీటీసీ లు గుడాల రంగా, కోలా సీతయ్య నాయుడు, ఆకుల సుబ్బారాయుడు, సొసైటీ అధ్యక్షులు దేవా పవన్, మెడిచర్ల బాబీ, జిల్లా కమిటీ సభ్యులు తులా చినబాబు, సిహెచ్. మూర్తి, పుల్లా శేఖర్, మారిశెట్టి రాంబాబు, అనుకూల శ్రీను, మేడ్చెర్ల శివ, శక్తిబాబు తదితరులు భారీ సంఖ్యలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 30 ఏళ్ళు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సామర్లకోట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం శ్రేణులు కేక్ కటింగ్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు బదుగు శ్రీకాంత్ కేక్ కటింగ్ నిర్వహించి టిడిపి నాయకులకు, కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడబాల కుమారస్వామి, బలుసు వాసు, దాట్ల శ్రీనివాస్, కోర్లమండ భద్రరావు, శ్రీవాణి, పడాల వీరబాబు, గుడాల శంకర్, పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అంతులేని ప్రజాభిమానం పవన్‌కే సొంతం

**– ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** అరుదైన వ్యక్తిత్వంతో అంతులేని ప్రజాభిమానం సొంతం చేసుకున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని కొత్తపేట ఎమ్మె ల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మండల పవన్ కళ్యాణ్ ఫాన్స్ ప్రెసిడెంట్ మోకా శివ,ఉప సర్పంచ్ వీళ్ళ మారుతీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే బండారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు.అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు .మొక్కలను పంపిణీ చేశారు.కొత్తపేట గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగులకు భోజనాలు పంపిణీ చేశారు.కొత్తపేట పంచాయతీలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు పవన్ కళ్యాణ్ అభిమానులు ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే స్వయంగా పారిశుధ్య కార్మికులకు భోజనాలు వడ్డించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలను,మహిళలను,యువతను ప్రభావితం చేసేలా పవన్ కళ్యాణ్ గొప్ప నటుడుగా పేరు తెచ్చుకున్నారన్నారని కొనియాడారు.ఎన్డీఏ కూటమిలో ప్రధానమంత్రి మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్యంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు.ప్రతి సంక్షేమ పథకం,అభివృద్ధి కార్య క్రమం ప్రజలకు ఉపయోగపడేలా డిజైన్ చేసి అమలుపరు స్తున్నామని తెలిపారు. తన అభిమానులను సేవాగుణం వైపు నడిపించిన పవన్ కళ్యాణ్ ఉన్నతత్వాన్ని ఎమ్మెల్యే బండారు కీర్తించారు. ఇంతటి మంచి కార్యక్రమాలను ఏర్పాటు చేసిన పవన్ కళ్యాణ్ అభిమానులను ఆయన ప్రశంసించారు.పవన్ కళ్యాణ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన బాటలో నడిచి మరిన్ని సేవాకార్యక్రమాలతో ప్రజలకు అండగా నిలవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు,ధరణాల రామకృష్ణ,కంఠంశెట్టి శ్రీను,నిమ్మకాయల చిన్న, రాంబాబు,ముద్రగడ దుర్గా ప్రసాద్,రాయి దుర్గారావు,చోడపనీడి శ్రీను,రాంబాబు,శివ,పవన్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంప్

**– కార్తికేయ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** జనసేన అధినేత ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా కార్తికేయ హాస్పిటల్ ఆధ్వర్యంలో పిఠాపురం మండలం బి. ప్రత్తి పాడు గ్రామంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేసి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి డా. మొగలి కాశీ విశ్వనాథం, డా. కొమ్మూరు గోవిందు బాబు, డా.కర్రి దివ్య,డా. ఆదినారాయణ పాల్గొని రోగులను పరీక్షించి, బిపి షుగర్ ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపు కార్యక్రమంలో సూర్య గ్లోబల్ హాస్పిటల్ వైద్యులు, జనసేన నాయకులు గ్రామ సర్పంచ్ ఊట రామకృష్ణ, బిఎన్ రాజు, వీర మహిళలు కే. నాగమణి, భాను శ్రీ, తోట నాగిని మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసిటిసి, ఏఆర్‌టి కేంద్రాల పరిశీలన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** మంగళవారం పెద్దాపురంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రి నందు ఉన్న ఐసిటిసి సంపూర్ణ సురక్ష కేంద్రం మరియు లింక్ ఏఆర్‌టి కేంద్రాలను నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (న్యూఢిల్లి) నుండి డా.యు.బి.దాస్ (డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ జనరల్) రాహుల్ అహుజ (కన్సెల్టెంట్, నాకో), డా.జశ్వందర్ సింగ్ (నాకో) మరియు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ గుంటూరు నుండి డా.వై.కామేశ్వర ప్రసాద్, అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ డా.చక్రవర్తి, డిప్యూటి డైరెక్టర్ ఎస్.టి.డి.ఐ. డా.ప్రభాకర్, జిల్లా లెప్రసి ఎయిడ్స్ మరియు టిబి అధికారి, ప్రభుత్వాసుపత్రి ఇన్‌చార్జి సూపరెంటెండెంట్ డా.ఉమ మహేశ్వరి, తదితరులు ఏఆర్‌టి కేంద్రాలను సందర్శించడం జరిగింది. దీనిలో భాగంగా హెచ్ఐవితో జీవిస్తున్న వార్కి అందుతున్న సేవలు మరియు వారి పనితీరు పరిశీలించడం జరిగింది. అనంతరం ఐసిటిసి సంపూర్ణ సురక్ష కేంద్రం & లింక్ ఏఆర్‌టి కేంద్రాలలో రికార్డులను పరిశీలించి, ప్రజలకు అందుతున్న సేవల గురించి తెలుసుకోవడం జరిగింది.

వారు తెలుపుతూ ఐసిటిసి భాగస్వామ్య పరీక్షలు తప్పనిసరిగా జరిగే విధంగా సూచించడం జరిగింది. అలాగే కేంద్రాలకు వచ్చే వారి వివరాలను ఎప్పటికప్పుడు సోచ్ యాప్ నందు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఎ.సుకుమార్, క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ పి.బాలాజి, క్లినికల్ సర్వీసెస్ ఆఫీసర్ ఎ.బుజ్జిబాబు, కాకినాడ క్లస్టర్ నాజియా హుస్సేన్, టెక్నికల్ ఎక్స్‌పర్ట్ శశి, ల్యాబ్ సర్వీసెస్ పి.చంద్రమౌళి, ఎస్.పి.ఓ. షేర్ ఇండియా, దిశ (హెచ్ఐవి / ఎయిడ్స్) ఐసిటిసి సంపూర్ణ కేంద్రం & లింక్ ఎఆర్‌టి మరియు విహెచ్ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 7న చంద్రగ్రహణ శాంతి హెూమాలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భద్రపద శుద్ధ పౌర్ణమి రాహు గ్రస్త చంద్ర గ్రహణం సందర్భంగా ఈనెల 7వ తేదీ కాకినాడ గోదారి గుంట జర్నలిస్టు కాలనీలో వేంచేసి ఉన్న శ్రీరామ సహిత సత్యదేవ మందిర ప్రాంగణంలో చంద్రగ్రహణ దోష నివారణ పూజలు జపాలు హెూమాలు నిర్వహిస్తున్నట్లు మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ తెలిపారు ఆరోజు రాత్రి 9:57 నుండి 1:27 వరకు గ్రహణం ఉంటుందన్నారు. ధనస్సు, కన్య, మేషం రాశుల వారికి శుభము. మకరం, సింహం, మిథునం, తుల రాశుల వారికి మిశ్రమ ఫలితాలు కుంభం. వృశ్చికం. కర్కాటకం.మీనరాశుల వారికి గ్రహణ దోషము ఉంటుంది. ఈ రాశుల వారు జపము. హెూమములు.దానము నిర్వహించుకోవడం శ్రేయస్కరం వాటికి ప్రత్యేకఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మిశ్రమ ఫలితాలు ఉన్న రాశుల వారు దానములు చేసుకోవడం చేసుకోవడం శ్రేయస్కరం. కావున భక్తులందరూ గ్రహణ శాంతులు చేయించుకొని గ్రహములుయొక్క విశేష అనుగ్రహం పొందాల్సిందిగా కోరారు. 96406 62837 మరియు ఇతర వివరాలకు 80740 53986 నెంబర్లో సంప్రదించాల్సిందిగా కోరారు.

# డిజే సౌండ్‌కు అనుమతి లేదు

**– జగ్గంపేట ఎస్సై రఘునాధరావు**




**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలంలో నిర్వహించే వినాయక చవితి నిమజ్జన వేడుకలలో ప్రజలు, కమిటీ సభ్యులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నడుచుకోవాలని జగ్గంపేట ఎస్సై టీ రఘునాధరావు అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట పరిసర ప్రాంతాలలో గణపతి నవరాత్రి మహెూత్సవాలకు, నిమజ్జన సమయంలో డీజేలకు అనుమతి లేదన్నారు.ఈ కార్యక్రమాలను రాత్రి 10 గంటల లోపు ముగించాలన్నారు.

ముఖ్యంగా ట్రాంజెండర్‌తో డ్యాన్సులు వేయించడం,మందు గుడి సామాగ్రి కాల్చడం,మద్యం సేవించి నిమజ్జనంలో పాల్గొనడం వంటివి చేయరాదన్నారు.పోలీస్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రఘునాథరావు హెచ్చరించారు.

# సెప్టెంబర్ 6వ తేదీ ఛలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయండి - ఎస్ఎఫ్ఐ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆద్వర్యంలో సెప్టెంబర్ 6వ తేదీన జరిగే ఛలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఎం. గంగా సూరిబాబు పిలుపునిచ్చారు. స్థానిక బాలాజీ చెరువు సెంటర్లో పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం గంగా సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం ముగుస్తుందని విద్యార్థుల సమస్యలను, ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందన్నారు. విద్యార్థుల ఫీజులు యాజమాన్యాల ఖాతాల్లోకి జమ చేస్తామని హామిఇచ్చి గత రెండు సంవత్సరాలుగా ఫీజురీయింబర్స్‌మెంట్ ఒక్క దఫా కూడా పూర్తిస్థాయిలో విడుదలచేయ లేదని అన్నారు. దీనితో ఫీజులు కడితేనే పరీక్షలు అనుమతి ఇస్తామని యాజమాన్యాలు తేల్చిచెప్పడంతో ఫీజులు చెల్లించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులపాలౌతున్నారని అవేదన వ్యక్తంచేసారు. యువగళం పాదయాత్రలో నేటి విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ77 ను రద్దు చేసి పీజి ఎక్కడ చదువుకున్నా ఫీజులు చెల్లిస్తామని దీనిని అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు నోరు మెదపడంలేదని తెలిపారు. వేలాది మంది విద్యార్థులకు పిజి చదువును కలగానే కూటమి ప్రభుత్వం మిగిల్చింద న్నారు. సంక్షేమ వసతి గృహాలు సమస్యలకు నిలయాలుగా ఉన్నాయని హాస్టళ్ళలో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడంలేదని వారికి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను రూ.3వేలకు పెంచాలని కోరారు. హాస్టళ్ళ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. యూనివర్శిటీలో ఖాళీగా ఉన్న విసి, అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న విద్యార్థులందరికి ఉచిత బస్‌పాస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా లో ఉన్న విద్యార్థి లోకం పాల్గొని జయపద్రం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సత్య, గమినివేలు, నాగ గణేషు, శ్యామల రాజు, పద్మప్రియ, తేజ హర్షిని, భువనేశ్వరి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ లైన్‌ను పరిశీలించిన విద్యుత్ శాఖ అధికారులు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామా రాజు జిల్లా ఎటపాక మండలం పరిధిలో గల తోటపల్లి గ్రామం నుంచి మురుమూరు గ్రామం వరకు కొత్త విద్యుత్ లైను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ విద్యుత్ లైను టీడీపీ సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గబ్రేల్ రంపచోడవరం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధీర్,అసిస్టెంట్ ఇంజనీర్ సూరి బాబు మంగళవారం పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా డిప్యూటీ ఇంజనీర్ మాట్లాడుతూ ఎటపాక మండల పరిధిలో కొన్ని గ్రామాలు గోదావరి వరదల సమయంలో చీకటిలో ఉండవలసి వస్తుంది అని, విద్యుత్ సిబ్బంది కూడా అనేక ఇబ్బందులు పడుతు న్నారు అని, దాంతో స్థానిక నాయకుల సహాయంతో కొత్త విద్యుత్ లైను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. కొత్త విద్యుత్ లైన్‌తో ముంపు గ్రామాలకు వరదల సమయంలో కూడా నిత్యం విద్యుత్‌ను అందించ వచ్చు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో గన్నవరం లైన్ మెన్ దేవేందర్, జె యల్ యం వీరబాబు, జె యల్ యం యం ఎస్ రాజబాబు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెంటర్ డెల్టాలో లస్కర్లను నియమించాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఇరిగేషన్ శాఖలో సిబ్బంది తక్కువగా ఉన్నందున కేలక ంగా వ్యవహరించే లస్కర్లను నియమించాలని గోదావరి సెంట్రల్ డాక్టర్ ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ వైస్ చైర్మన్ కరటూరి నరసింహారావు లు కోరారు. మంగళవారం ధవళేశ్వరం నీటిపారుదల కార్యాలయం లో ఎస్ఈ గోపీనాథ్ ను కలిసి వినతి పత్రం అందించారు. డివిజన్లో జరుగుతున్న ఇరిగేషన్ అభివృద్ధి పనులను వివరించడంతో పాటు ఇంకా నెలకొని ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు ఇరిగేషన్ శాఖలో ప్రస్తుతం పని చేస్తున్న లస్కర్లకు సకాలంలో జీతాలు అందించడంతో పాటు సంవత్సరంలో పది నెలలే ఉన్న పనులను సంవత్సరానికి పొడిగించి వారి అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. జిల్లాలో ఉన్నటువంటి పంటకాలువల్లో నీటి సంఘాలు ద్వారా గుర్రపు డెక్క తొలగించే పనులు త్వరతగతిన జరుగుతున్నాయి. జిల్లాలో ఉన్నటువంటి డ్రైన్స్ అన్ని కూడా బుర్రపు డెక్క తొలగించే పనులు జరుగుతున్నాయి అన్నారు. జిల్లాలో ప్రధాన సమస్యలు ఉన్నటి వంటి పంటకాలు వాలు, డ్రైన్స్ సమస్య గురించి చర్చించారు.

## ప్రత్యేక జిల్లా కోసం పంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానం



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రంపచోడవరం నియోజకవర్గం ప్రత్యేక జిల్లా కోసం మండల ంలోని లోదొడ్డి గ్రామపం చాయతీ పాలక వర్గం ఏకగ్ర వంగా తీర్మాని ంచడం జరిగిం దని ఆ గ్రామ సర్పంచ్ ఆదివాసి గిరిజన సంఘరాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయ నమాట్లాడుతూ గతంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న మనము జిల్లా విభజన తరువాత అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు ) జిల్లా అవటంతో దూర బారాలతో రంపచోడవరం ప్రాంత ప్రజలు జిల్లా కేంద్రనికి వెళ్ళడానికి చాలా ఇబ్బందులు పడ్డారని, రంపచోడవరం నుండి పాడేరు 250 కిలోమీటర్లు, ఎటపాక నుండి పాడేరు 295 కిలోమీటర్లు వస్తుందని, ఎటపాక ప్రజలు జిల్లా కేంద్రానికన్న రాష్ట్ర రాజధానికే ముందు వెళ్ళగలరని ఈ పరిస్థితిలో రంపచోడవరం కేంద్రం గా రంపచోడవరం, 7మండలం, చింతురు 4 మండలం, ఏలూరు జిల్లా లో ఉన్న 4 మండలాలు, సబ్ ప్లాన్ గిరిజన గ్రామాలు 59 గ్రామాలు, 11 పంచాయతీ లు కలిపి పెద్ద మల్లపురం మండల కేంద్రం ఏర్పాటు చేసి 17 మండలాలను రంపచోడవరం జిల్లా ఏర్పాటు చెయ్యాలని గ్రామపంచాయతీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హేమ శ్రీ, ఉప సర్పంచ్ బుట్టరి రాజుబాబు, వార్డు మెంబర్లు, జర్త రాజు, మేలిన రాజేశ్వరి, పొత్తురు సత్యనారాయణ, బుసరి కళ్యాణ్, పీసా కార్యదర్శి పొత్తురు లోవరాజు, కోపూరి మంగిరెడ్డి, రాజులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే స్మార్ట్ రైస్ కార్డులు.. తాసిల్దార్ కే నిరంజన్

- స్మార్ట్ రేషన్ కార్డులతో రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్
- పెరవలిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన తహసిల్దార్ నిరంజన్



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఇటీవలే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ పెరవలి మండలంలో 65% వరకు పూర్తయిందని పెరవలి మండలానికి సంబంధించి మొత్తం స్మార్ట్ రైస్ కార్డులు 22962 ఉన్నాయని వీటికి సంబంధించి ఇప్పటివరకు 15000 కార్డులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. త్వరలో మిగతా కార్డులు కూడా పంపిణీ చేస్తామని ఆయన అన్నారు. సెప్టెంబర్ 2 వ తేదీ మంగళవారం పెరవలి రేషన్ డిపో వద్ద పెరవలి తాసిల్దార్ కే. నిరంజన్ చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెడుతూ రేషన్ వ్యవస్థను ప్రక్షాళన చేసేలా లబ్ధిదారులకు స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో మాదిరిగా పెద్ద పుస్తకాల వలే కాకుండా ఏటిఎం, ఆధార్ కార్డుల తరహాలో రాజముద్రతో పాటు లబ్ధిదారుడు చిత్రం ఉండే విధంగా స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతోందని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ స్మార్ట్ రైస్ కార్డులను రూపొందించడం జరుగుతుందని, సదరు కార్డుపై ముద్రించిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే కుటుంబ సభ్యుల వివరాలు, ఈకేవైసీ స్థితి, రేషన్ సరుకుల వివరాలు,కేటాయించిన పరిమాణం,రేషన్ పొందిన స్థితి, డిపో వివరాలు తెలుస్తాయని, అంతే కాకుండా రాష్ట్రంలో ఎక్కడి వారైనా ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునే సదుపాయం కల్పించడం జరుగుతుందని అన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ కూడా త్వరలో కొత్త కార్డులు అందజేయడం జరుగుతుందని తాసిల్దార్ కే నిరంజన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెరవలి విఆర్ఓ సొంగారాజు రేషన్ డీలర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

– కాకినాడ ట్రాఫిక్ 2 సీఐ రామారావు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తూచ తప్పకుండా పాటిస్తూ ప్రమాదాల నివారణకు చట్ట ప్రకారం సహకరించాలని కాకినాడ ట్రాఫిక్ 2 పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామారావు కోరారు. కాకినాడ టూ టౌన్ ఓవర్ బ్రిడ్జిపై ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు అవసరమైన రోప్ బండిల్స్ ను సోమవారం అందించిన హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ ను ఇన్స్పెక్టర్ రామారావు అభినందించారు. దాతల సహకారంతో అందించిన పరికరాలను ట్రాఫిక్ సక్రమంగా జరిగేందుకు తాము ఉపయోగించడం జరుగుతుందని రామారావు పేర్కొన్నారు. అదేవిధంగా వాహనదారులు కూడా నిబంధనలు పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు. కాకినాడ రిజర్వ్ పోలీసు లైన్లో గల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో హరి స్పోర్ట్స్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా హరీష్ స్పోర్ట్స్ అధినేత సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు అవసరమైన మూడు రోప్ బండిల్స్ ను ట్రాఫిక్ 2 సర్కిల్ ఇన్స్పెక్టర్ రామారావుకి అందజేశారు. ఈ సందర్భంగా సీఐ రామారావు మాట్లాడుతూ ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు అవసరమైన రోడ్ బండిల్స్ అందించిన హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాట హరీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్సిపి పెద్దాపురం నియోజకవర్గ ఇంచార్జ్ దవులూరి దొరబాబు పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పార్టీ పట్టణ అధ్యక్షులు పాగా సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దొరబాబు పాల్గొని సామర్లకోట రాగంపేట రోడ్డు జగనన్న కాలనీ వద్ద, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద, రాజీవ్ గృహకల్ప సముదాయాల్లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పార్టీ నాయకులతో కలిసి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గోకెన సునేత్ర దేవి,ఊబా జాన్ మోజెష్,ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, ఆవాల లక్ష్మీనారాయణ, మన్యం చంద్రరావు, గుణ్ణం రాజబ్బాయి, తలారి దొరబాబు,సేపేని రూప సురేష్, పాలికి కుసుమ చంటిబాబు,కరణం భాను,ఇరుసుమళ్ళ సాయి,కాళ్ళ లక్ష్మీ నారాయణ,మద్దాల శ్రీను,నేతల శ్రీనివాస్,పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఇంద్రపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో 4 రేషన్ స్టోర్‌ల వద్ద కార్డుదారులకు ఘనంగా స్మార్ట్ కార్డులు పంపిణీ



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ ఇంద్ర పాలెం గ్రామంలో 2-9-2025 మంగళవారం డిప్యూటీ సీఎం కొణెదల పవన్ కళ్యాణ్‌లి పుట్టినరోజు సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరిగింది. జనసేన నాయకులు, వీర మహిళలు మరియు కూటమీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ నిర్వహించారు. ఉదయం 9 గంటలకు సన్నీ స్టోర్ వద్ద ,9:30 గంటలకు గీసాల శ్రీను స్టోర్ వద్ద ,10 గంటలకు నల్లం వెంకట సూర్యవతి స్టోర్ వద్ద 10:30 గంటలకు సయ్యద్ సుల్తాన్ స్టోర్ వద్ద రేషన్ డీలర్లు ఇంద్రపాలెం కూటమి నాయకులు మరియు కార్డుదారులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన కాకినాడ రూరల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు ఇంద్రపాలెం కాకినాడ రూరల్ స్థానిక టీడీపీ నేతలు మరియు కార్యకర్తలు బిజెపి నేతలు మరియు కార్యకర్తలు నాయకులు ఇంద్రపాలెం గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు అందరూ పాల్గొన్నారు. సన్నీ రేషన్ స్టార్ వద్ద- 1070, నల్లం వెంకట సూర్యవతి రేషన్ స్టార్ వద్ద - 966, గీసాల శ్రీను స్టార్ వద్ద -942, సయ్యద్ సుల్తాన్ రేషన్ స్టార్ వద్ద-1001 మందికి రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ. ఇంద్రపాలెం గ్రామ పరిధికి సంబంధించిన 4 రేషన్ స్టోర్లు వద్ద కార్డుదారులకి జనసేన టిడిపి మరియు బిజెపి కార్యకర్తలు నాయకులు మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా రేషన్ డీలర్లు సమక్షంలో కార్డుదారులకు కూటమి నాయకులు చేతుల మీదుగా రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాజరైన పలువురు కూటమి నాయకులు మరియు కార్డుదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య విశ్వవిద్యాలయం విద్యార్థులు విశాఖ అల్ ఆదిత్య విశ్వవిద్యాలయం విద్యార్థులు విశాఖ అల్ రేడియో స్టేషన్ సందర్శన




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** పారిశ్రామిక సందర్శనలు మరియు శిక్షణ కోర్సు పర్యవేక్షణలో భాగంగా ఈ.సి.ఈ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు, బోధన సిబ్బంది విశాఖపట్నంలోని ఆల్ ఇండియా రేడియో స్టేషన్ సందర్శించడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి, ఎఫ్. ఎమ్.ట్రాన్స్మిటర్, రిసీవర్, స్టూడియోల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్. జి.శ్రీదేవి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.సి.హెచ్. రాజ్ శేఖర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.హెచ్. కె రఘు వంశీ పర్యవేక్షనలో ద్వితీయ సంవత్సర స్టూడెంట్స్ 97 మంది కలిసి ఆల్ ఇండియా రేడియో స్టేషన్‌ను సందర్శించడం జరిగింది. అక్కడ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ . బి. ఆనంద్, ఈ.సి.ఈ విద్యార్థులకు కావలసిన విధంగా సూచనలు మరియు సలహాలు ఇచ్చారు. ఇటువంటి విజ్ఞాన యాత్ర వలన చాలా మంది విద్యార్థులకు కావలసిన పరిజ్ఞానం కలుగుతుందని, డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.బి.శ్రీనివాస్ తెలియచేసారు.

## కేంద్ర కారాగారంలో సదుపాయాలను పరిశీలించిన సివిల్ జడ్జి శ్రీ లక్ష్మి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మంగళవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఎన్. శ్రీ లక్ష్మి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం, ప్రత్యేక మహిళా కారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలకు అందిస్తున్న ఆహార ప్రమాణాలు, సదుపాయాలను సమీక్షించారు. ఖైదీలతో పాటు వారి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఖైదీల తరపున ఉచితంగా వాదించేందుకు న్యాయవాదులు కావాలన్నా, బెయిల్ పిటీషన్లు వేయాలన్నా, హైకోర్టుల్లో అప్పీలు చేయాలన్నా లేదా మరే ఇతర న్యాయ సహాయం కావాలన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని ఆమె హామీ ఇచ్చారు. ఇందుకోసం పారా లీగల్ వాలంటీర్ల ద్వారా అర్జీలు సమర్పించాలని సూచించారు. అదేవిధంగా, ముద్దాయిలు మరియు ఖైదీలకు అందుబాటులో ఉన్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతికి నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు



**జగ్గంపేట, మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని కాకినాడ జిల్లా, నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో ఆయన అనుచరులు, అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి యొక్క గొప్పతనాన్ని ఆయన ముఖ్యమంత్రిగా అమలుపరిచిన పథకాలను కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ఈ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రక్క దారి పట్టిస్తున్నారని విమర్శించారు. త్వరలోనే ప్రజలు ఈ కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని మళ్ళీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడం వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం తథ్యం అని నరసింహం అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు.

## కొంతంగి, కొత్తూరు, యూజె.పురం గ్రామాలలో ఘనంగా పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**శంఖవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, శంఖవరం మండలంలో జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంగళవారం కొంతంగి, కొత్తూరు, యూజె.పురం గ్రామంలో జనసేన నాయకులు గొర్లి నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, అనంతరం కేక్ కట్ చేసి అభిమానులతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ జనసేన జెండా మోసిన ప్రతి కార్యకర్తకు మంచి రోజులు వస్తాయన్నారు. డిప్యూటీ సీఎం "పవన్ కళ్యాణ్ ఎప్పటికప్పుడు సామాజిక సేవకు కట్టుబడి ఉంటారని. ఆయన ఆలోచనలతో ప్రేరణ పొందుతూ మన మంతా ప్రజాసేవను కొనసాగించాలని అందులో భాగంగానే ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న ట్లుగా తెలిపారు. జన్మదిన వేడుకలు సందర్భంగా గ్రామం అంతా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు, అభిమానులు జెండాలు, బ్యానర్లు, కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. అభిమానులు మాట్లాడుతూ "మా నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. ఆయన పుట్టిన రోజు మాకు పండుగలా ఉంటుంది" అని ఆనందం వ్యక్తం చేశారు. జన్మదిన పురస్కరించుకొని జనసేన, ఎన్డీఏ శ్రేణులు రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, చెట్ల నాటకం, పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ సాధన, రాజకీయ ప్రయాణం యువతకు ఆదర్శమని, ఆయన పుట్టిన రోజు సేవా కార్యక్రమాల ద్వారా గుర్తుండిపోవడం ఒక మంచి సంప్రదాయం అని స్థానికులు అభిప్రాయపడ్డారు. అనంతరం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వరుపుల సాయి కిరణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శిరీషాదేవి మండలానికి రాక

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యులు, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష భాస్కర్ బుధవారం మండలానికి వస్తున్నట్లు మండలటిడిపి అధ్యక్ష కార్యదర్శులు గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన కేశవ్ లు స్థానిక విలేకర్లకు తెలిపారు.రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మధ్యాహ్నం 2 గంటలకు సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటి అయినస్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయోత్సవ సభలో పాల్గొంటారన్నారు. ఈ మేరకు మండలానికి చెందిన కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకులు, యూనిట్, బూత్ ఇన్చార్జీలు, గ్రామ కమిటీ నాయకులు,అభిమానులు, అనుబంధం కమిటీల సభ్యులు హాజరు కావాల్సిందిగా వారు కోరారు.




# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించి, ఉత్సాహంగా పాల్గొన్న ఎంపీ ఉదయ శ్రీనివాస్





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. తొలుత కాకినాడ నగరంలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ ప్రాంగణంలో సంస్థ అధినేత జి. శ్యామ్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వేలాదిమంది విద్యార్థులు సమక్షంలో భారీ కేక్ కోసి స్వీట్లు పంచారు. అనంతరం కాకినాడ సిటీలో కాకినాడ సిటీ జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని పార్టీ నాయకులు కార్యకర్తలకు సీట్లు పంపిణీ చేశారు. అనంతరం సామర్లకోట మండలం మాధవపట్నం గ్రామంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం పిఠాపురం పట్టణంలో పర్యటించి కోటగుమ్మం సెంటర్లో జై గణేష్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.అలాగే కుమారపురం గ్రామంలో జనసేన నాయకురాలు డా.దివ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దంత వైద్య శిబిరాన్ని సందర్శించి, స్థానిక నాయకులు, వైద్యులు సమక్షంలో కేక్ ను కట్ చేశారు. అనంతరం యు.కొత్తపల్లి మండలం కోన పాపపేట గ్రామంలో జనసేన నాయకులు పల్లేటి బాపన్న దొర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అలాగే గొల్లప్రోలు మండలం గొల్లప్రోలు చేబ్రోలు గ్రామాల్లో స్థానిక పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం యు. కొత్తపల్లి మండలం వాకతిప్ప గ్రామానికి చెందిన జనసేన యువ నాయకులు రావు అక్షయ్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పిఠాపురం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# అంతా పొగమయం

**- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని వాడపాలెం గ్రామంలో గల చెత్తను బోడి పాలెం-ముక్తేశ్వరం వెళ్లే రహదారి అనుకుని డంప్ చేస్తున్నారు.అయితే పంచాయతీ సిబ్బంది సోమవారం సాయంత్రం ఆ చెత్తకు నిప్పు పెట్టడంతో వచ్చే పొగతో ప్రయాణికులకు ఇబ్బం దిగా మారింది.అంతే కాకుండా చుట్టుపక్కల వ్యవసాయలు కూడా దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. ఇక్కడే ప్రమాదకరమైన మలుపు ఉండడంతో వెలువడే పొగలో వచ్చే వాహనాలు కూడా కనిపించడం లేదని వాపోతున్నారు. దీనిపై అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## అక్రమాలకు చెక్ పెట్టేందుకే స్మార్ట్ రేషన్ కార్డులు

**- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ షాపుల ద్వారా చేపడుతున్న నిత్యవసర సరుకులు, ముఖ్యంగా రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోకుండా నివారించే కార్యక్రమంలో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం గండేపల్లి మండలం పి.నాయకింపల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డు స్థానంలో స్మార్ట్ కార్డులను మంగళవారం తహసిల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలను చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలోనే స్మార్ట్ కార్డులు ప్రవేశపెట్టిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వీటి ద్వారా డిజిటల్ సేవలు ప్రజలకు మరింత దగ్గర కానున్నాయన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టేయని వాటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మార్వో శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్డులను త్వరలో రేషన్ డీలర్లు, వీఆర్వోల ద్వారా గ్రామాలలో లబ్ధిదారులకుపంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పల రాజు,పోతుల మోహన్ రావు,కుంచే రాజా, పాలకుర్తి ఆదినారాయణ, కందుల చిట్టిబాబు, కుంచె రామకృష్ణ, జాస్తి వసంత్, కంటిపూడి సత్యనారాయణ, ఉండవల్లి వీర్రాజు, ఎర్రంశెట్టి బాబ్జి, శీలమంతుల వీరబాబు,కొత్త కొండబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, వీఆర్వో సాయి, కూటమి నాయకులు,రేషన్ డీలర్లు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేరూరు గ్రామంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**- పుట్టినరోజు వేడుకలలో ఎమ్మెల్యే ఆనందరావు**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పేరూరు గ్రామంలో ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకలలోఎమ్మెల్యే అయితా బతుల అనందరావు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.గౌరవ అయితాబత్తుల ఆనందరావు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని ప్రారంభించి మహిళలకు చీరాల పంపిణి చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు,డి సి ఎం ఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, అధికారి జయవెంకట లక్ష్మి, మాజీఎం పి పి బొర్రా ఈశ్వరరావు, మొయిల శివ, మాజీఎ ఎం సి చైర్మన్ చిక్కాల గణేష్,జనసేన నాయకులు కల్వకోలను తాతాజీ, నల్లా శ్రీధర్, ఆకుల బుజ్జి, కంచిపల్లి అబ్బులు, యాళ్ళ సతీష్, లింగోలు పండు, ఇసుకపట్ల రఘుబాబు, కౌన్సిలర్ ఏడిదా శ్రీను,ఆశెట్టి ఆది బాబు, వీరమహిళా నాగమానస, గంధం పల్లంరాజు, మంథా ఫణి, దేవరపల్లి వీరేష్ కుమార్, సుధా చిన్న, పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన వీరమహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.